



# కరపత్రం

SINCE 2014


ఆదివారం జూన్ 29 2025 | సంపుటి :0 | సంచిక :254 | - శివప్రసాద్, మేనేజింగ్ ఎడిటర్ | పేజీలు :4




# పివి జయంతి సందర్భంగా సిఎం తదితరుల నివాళి

- ఆర్థిక సంస్కరణల పితామహుడిగా కొనియాడిన రేవంత్
- నెక్లెస్ రోడ్డు పివి ఘాట్ వద్ద నివాళి అర్పించిన మంత్రులు

హైదరాబాద్,జూన్28:
మాజీ ప్రధాని పీవీ నరసింహారావు జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. హైదరాబాద్‌లోని పీవీ ఘాట్ వద్ద పలువురు కాంగ్రెస్ నేతలు నివాళి అర్పించారు.భారతరత్న పీవీ నరసింహారావు జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. ఈ సందర్భంగా పీవీ నరసింహారావు సేవలను గుర్తు చేసుకున్నారు. బహుభాషాకోవిదుడిగా, రచయితగా, ఆర్థిక సంస్కరణల పితామహుడిగా ఆయన దేశానికి ఎనలేని సేవలను అందించారని కొనియాడారు. దేశాన్ని ప్రగతిపథంలో నడిపించడంలో పీవీ పాత్ర ఎనలేనిదన్నారు. సీఎంతో పాటు ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేంద్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామేల్, సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి.. పీవీకి నివాళులు అర్పించారు. మాజీ ప్రధాని పీవీ నరసింహా రావు జయంతి సందర్భంగా పీవీ ఘాట్‌లో ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, మంత్రులు పొన్నం ప్రభాకర్, కొండా సురేఖ నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా భట్టి విక్రమార్క మాట్లాడుతూ.. ప్రధానిగా, ముఖ్యమంత్రిగా పీవీ దేశంలో రాష్ట్రంలో అనేక సంస్కరణలు తెచ్చారన్నారు. ఆర్థిక సంస్కరణల తో భారత దేశాన్ని ప్రపంచంలో బలమైన ఆర్థిక శక్తిగా నిలబెట్టారని గుర్తుచేశారు. భూ సంస్కరణలతో సమాజంలో సమానత్వానికి కృషి చేశారని తెలిపారు. భూ సంస్కరణలో భాగంగా కాంగ్రెస్ ఇప్పటి వరకు 24 లక్షల ఎకరాలకు పైగా భూమిని పేదలకు పంచిందన్నారు. తెలంగాణలో గత పదేళ్లు పాలించిన ప్రభుత్వం ధరణి తెచ్చి పేదలను ఇబ్బంది పెట్టిందని విమర్శించారు. పేదల హక్కులను కాపాడడానికి భూభారతి చట్టాన్ని తెచ్చామని ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పేర్కొన్నారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ.. విద్యారంగం బలోపేతం పీవీతోనే సాధ్యమైందన్నారు. దేశ ఆర్థిక రంగంలో ఆయన చేసిన సేవలు మరువలేనివని కొనియాడారు. ఆయన అనేక సంస్కరణలు తెచ్చారని వివరించారు. కార్యక్రమంలో మంత్రి కొండా సురేఖ, సీనియర్ నేత వి.హనుమంతరావు తదితరులు పాల్గొన్నారు.



## ప్రతి నగరానికి ఓ చరిత్ర ఉంది.. అవన్నీ పుస్తకాలుగా రావాలి: వెంకయ్య నాయుడు

హైదరాబాద్:
ఒక మంచి పుస్తకాన్ని ఆవిష్కరించినందుకు చాలా ఆనందంగా ఉందని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు అన్నారు. ఉత్తర్‌ప్రదేశ్ ట్రాఫిక్ అండ్ రోడ్ సేఫ్టీ డీజీ కిల్లాడ సత్యనారాయణ రాసిన 'బహుముఖ బనారస్' పుస్తకాన్ని ఆయన ఆవిష్కరించారు. హైదరాబాద్‌లోని హెూటల్ దస్పల్లలో నిర్వహించిన కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడారు.


2లో..



## 'అన్నపూర్ణ పథకం' పేరు మారిస్తే.. భారాస అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తాం: కేటీఆర్

హైదరాబాద్:

# హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియట్..!



2 లో

హైదరాబాద్:
'హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియల్ పోస్టర్‌ను మాజీ మంత్రి, బీఆర్ఎస్ సీనియర్ నేత హరీష్ రావు రిలీజ్ చేశారు. ఈ రోజు(శనివారం, జూన్ 28) తెలంగాణ భవన్‌లో నిరుద్యోగులతో కలిసి హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియల్ పోస్టర్‌ను హరీష్ రావు విడుదల చేశారు. దీనిలో భాగంగా హరీష్ రావు మాల్లాడుతూ.. ' ఉస్మానియా యూనివర్శిటీ, అశోక్ నగర్ నుంచి పెద్ద ఎత్తును నిరుద్యోగులు తెలంగాణ భవన్‌కు వచ్చారు. కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని జూలై 4వ తేదీన ఛలో సచివాలయానికి పిలుపునిచ్చారు. నిరుద్యోగుల ఛలో సచివాలయం కార్యక్రమంకు బిఆర్ఎస్ సంపూర్ణ మద్దతు ఇస్తుంది.



2లో..

## జులై 1న తెలుగు రాష్ట్రాల భాజపా అధ్యక్షుల ఎన్నిక

హైదరాబాద్:
భాజపా సంస్థాగత ఎన్నికల ప్రక్రియ తుది దశకు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల అధ్యక్షుల నియామకాలకు ముహూర్తం ఫిక్స్ అయ్యింది. రెండు తెలుగు రాష్ట్రాలకు ఒకే రోజు అధిష్టానం అధ్యక్షులను ప్రకటించనుంది. భాజపా తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడి ఎన్నిక కోసం ఆదివారం నోటిఫికేషన్ విడుదల చేయనున్నారు. సోమవారం నామినేషన్లు స్వీకరిస్తారు. జులై 1న ఎన్నికలు నిర్వహిస్తారు.

# నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

» అమిత్ షా చేతలు మీదుగా బోర్డుకు శ్రీకారం
» ఇచ్చిన హామీని నెరవేర్చిన ఘనత బిజెపిదే
» నిజామాబాద్ ఎంపి ధర్మపురి అర్వింద్



2 లో

నిజామాబాద్,జూన్28:
పసుపుబోర్డు సాధించడం, ఇక్కడే బోర్డు కార్యాలయం ఏర్పాటు చేసుకోవడం నిజామాబాద్ రైతుల విజయమని ఎంపి ధర్మపురి అర్వింద్ అన్నారు. ఆదివారం నిజామాబాద్‌లో పసుపుబోర్డు కార్యాలయాన్ని హోంమంత్రి అమిత్ షా ప్రారంభించనున్నారు. ఈ క్రమంలో ఆదివారం తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా రానున్నారు. ఉదయం 11.25 గంటలకు గుజరాత్ లోని అహ్మదాబాద్ ఎయిర్ పోర్టు నుంచి బయలుదేరి మధ్యాహ్నం 1 గంటకు బేగంపేట విమానశ్రయానికి చేరుకోనున్నారు.

## నా కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణం: స్వేచ్ఛ తండ్రి



హైదరాబాద్:
యాంకర్ స్వేచ్ఛ మృతిపై ఆమె తండ్రి శంకర్ సంచలన వ్యాఖ్యలు చేశారు. నా కూతురు స్వేచ్ఛ మరణానికి పూర్ణచందర్ అనే వ్యక్తి కారణమని ఆరోపించారు. పూర్ణచందర్ వేధింపుల వల్లనే నా కూతురు ఆత్మహత్య చేసుకుందన్నారు. నా కూతురుని పెళ్లి చేసుకుంటానని మూడు సంవత్సరాల నుంచి పూర్ణచందర్ వెంటపడ్డాడు. కానీ నా కూతురు పెళ్లికి అంగీకరించాక ఇద్దరి మధ్య చాలా సార్లు గొడవలు జరిగాయి. గొడవలు తారాస్థాయికి చేరడంతో ఇటీవల నా కూతురు పూర్ణచందర్?తో ఉండనని తేల్చి చెప్పింది.

మిగతాది 2లో

## రైల్వే ట్రాక్ పై కారు నడిపి హల్‌చల్.. కట్ చేస్తే మెంటల్ హాస్పిటల్‌కు.. అసలేం జరిగిందంటే..




రంగారెడ్డి జిల్లా శంకర్‌పల్లి సమీపంలో రైల్వే ట్రాక్‌పై కారుతో హల్‌చల్ చేసిన యువతిని రైల్వే పోలీసులు ఎర్రగడ్డ మెంటల్ ఆసుపత్రిలో అడ్మిట్ చేశారు. యువతి మానసిక స్థితిపై రిపోర్ట్ తీసుకోనున్నారు. 2025, జూన్ 26న నాగులపల్లి నుంచి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నడుపుతూ యువతి హల్‌చల్ చేసిన విషయం తెలిసిందే. ఈ మేరకు యువతిపై రైల్వే పోలీసులు కేసు నమోదు చేసి ఉస్మానియా హాస్పిటల్‌లో వైద్య పరీక్షల అనంతరం కోర్టులో హాజరుపర్చారు. ఆ తర్వాత కోర్టు అనుమతితో యువతి మానసిక స్థితిపై రిపోర్ట్ కోసం ఎర్రగడ్డ మెంటల్ హాస్పిటల్‌కు తరలించారు. యువతి మెంటల్ స్టేటస్‌పై క్లారిటీ వచ్చాక తిరిగి రైల్వే కోర్ట్‌లో పోలీసులు ప్రవేశపెట్టనున్నారు.

## ఎయిరిండియా ప్రమాదం: డీఎన్ఏ పరీక్షలు పూర్తి.. మృతుల సంఖ్య 260



అహ్మదాబాద్ విమాన ప్రమాదానికి సంబంధించి మృతదేహాల గుర్తింపు ప్రక్రియ పూర్తయ్యింది. డీఎన్ఏ పరీక్షల ద్వారా ఆఖరి మృతదేహాన్ని గుర్తించి, కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ ఘటనలో మృతుల సంఖ్యను 260గా తేల్చారు. విమానంలోని 241 మంది సహా మొత్తం 270 మంది ప్రాణాలు కోల్పోయినట్లు తొలుత అంచనా వేసినప్పటికీ.. చివరకు 260గా నిర్ధరించారు.

02

# నాటో ఆయుధ పూజ!




అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ గత ఏలుబడి నుంచీ నాటో కూటమిపై తెస్తున్న ఒత్తిళ్లు ఫలించాయి. గత డెబ్బయి ఆరేళ్లుగా తమ భద్రతను అమెరికాకు అప్పగించి నిష్పూచీగా ఉంటున్న ఆ దేశాలు ఎట్టకేలకు రక్షణ బడ్జెట్‌లను పెంచాలని తీర్మానించాయి. ఈ వ్యయం ఏటా పెరుగుతూ వాటి జీడీపీల్లో 5 శాతానికి చేరుకుంటుంది. ప్రస్తుతం ఆ దేశాల వ్యయం 2 శాతం మాత్రమే. ఇన్నాళ్లూ ట్రంప్‌ను పెద్దగా లెక్కచేయని ఆ దేశాలు బుధవారం నెదర్లాండ్స్‌లోని ది హేగ్‌లో శిఖరాగ్ర సదస్సు నిర్వహించి ఆయన్ను ఆకాశానికెత్తేశాయి. నాటో సెక్రటరీ జనరల్ మార్క్ రుట్ అయితే 'డాడీ' అంటూ సంబోధించి, కేవలం ఆయన వల్లనే ఇన్నాళ్లకు వాస్తవ పరిస్థితులను గ్రహించి ఈ నిర్ణయం తీసుకున్నామని ప్రశంసించారు. 12 దేశాలతో మొదలైన నాటో కూటమి ఇప్పుడు 32 సభ్య దేశాలతో కిక్కిరిసింది. అందరికందరూ అమెరికానూ, ట్రంప్‌నూ పొగడ్తలతో ముంచెత్తారు. ఇరాన్‌కు తన స్థానమేమిటో తెలియజెప్పి ఇజ్రాయెల్%-%ఇరాన్ యుద్ధం ఆపిన శాంతిదూతగా అభివర్ణించారు. ఈ ప్రహసనమంతా గమనిస్తే %-% నాటో దేశాల పరాధీనత, తమ ఆత్మగౌరవం పట్ల లేశమాత్రమైనా పట్టింపు లేని నిస్సహాయత కనబడతాయి. కానీ సదస్సు పొడవునా గంభీర వదనంతో ఉండిపోయిన ట్రంప్ ప్రశంసలకు పొంగిపోయినట్టు కనబడలేదు. రష్యాపై పోరాడుతున్న ఉక్రెయిన్‌కు సాయం అందిస్తామని ఒక్క మాటైనా అనలేదు. తమ వంతుగా నాటో దేశాలు కూడా దాన్ని పెద్దగా పట్టించుకోలేదు. ఉమ్మడి ప్రకటనలో రష్యా వల్ల దీర్ఘకాలిక బెడద ఉంటుందనీ, ఉక్రెయిన్‌కు మద్దతు కొనసాగుతుందనీ ఒక వాక్యంలో ప్రస్తావించి ఊరుకున్నారు. అంతకుమించితే ట్రంప్‌కు ఆగ్రహం కలుగుతుందన్న భయం ఉన్నట్టుంది. కూటమి తరఫున దృఢంగా నిలబడతామని ట్రంప్ ఇచ్చిన హామీ ఒక్కటే కాస్త ఉపశమనం కలిగించే మాట. సమష్టి భద్రత కోసం రక్షణ వ్యయాన్ని జీడీపీలో 5 శాతానికి తీసుకెళ్లటం తమ ఉక్కుసంకల్పమని ఉమ్మడి ప్రకటన అభివర్ణించటం బాగానేవున్నా దాన్ని పరిపూర్తి చేయటానికి ఆ దేశాల ప్రజానీకం చాలా 'త్యాగాలు' చేయాల్సి ఉంటుంది. స్పెయిన్ ప్రధాని పెడ్రో సాంచెజ్ అన్నట్టు పింఛన్లకూ, సంక్షేమ పథకాలకూ కత్తెరేయాలి. ఇది తమకు అసాధ్యమని కుండబద్దలు కొట్టారు. ప్రశంసల ప్రవాహంలో ఆయనొక్కడిదే భిన్నస్వరం. అందుకే సాంచెజ్‌పై ట్రంప్ విరుచుకు పడ్డారు. సుంకాలతో అంతకంతా వసూలు చేస్తానని హెచ్చరించారు. అటు తర్వాత బెల్జియం, స్లోవేకియాలు సాంచెజ్‌తో గొంతు కలిపాయి. ఈ మూడు దేశాలకు మాత్రమే కాదు... నాటోలోని ఇతర దేశాలకు సైతం జీడీపీల్లో 5 శాతం లక్ష్యాన్ని చేరటం ప్రాణాంతకం. కోతలపై, పొదుపు చర్యలపై పౌరుల నిరసనలు మిన్నంటుతాయి. నాటో దేశాలు ఇంత కాలమూ రక్షణ రంగం కన్నా వైద్య, విద్యారంగాలకే ప్రాధాన్యమిస్తున్నాయి. ట్రంప్‌కిచ్చిన హామీ నెరవేర్చాలంటే ఇకపై పాఠశాలల కన్నా ఆయు ధాలకే అధిక వ్యయం చేయాల్సి ఉంటుంది. ఈ సీజన్‌లో అమెరికాతోపాటు యూరప్ దేశాల్లో కూడా ఎండలు మండిపోతున్నాయి. 1950 తర్వాత ఈ స్థాయి ఉష్ణోగ్రతలు లేవని వాతావరణ నిపుణులు చెబుతున్నారు. మున్ముందు ఇంకా పెరుగుతాయంటున్నారు. కానీ ఈ దేశాలు రక్షణ వ్యయం పెంచటానికి పర్యావరణ పరిరక్షణ నిధులకు సైతం కోతపెట్టాల్సి వస్తుంది. అసలు రష్యా రేపో మాపో దాడికి దిగుతుందని ఎంంఓఇఓఓఓ212ననఎఊదరగొడుతున్న నాటో... ఆ భయాందోళనలకు ప్రాతిపదికేమిటో ఇంతవరకూ చెప్పలేదు. ఇన్ని దశాబ్దాల నాటో చరిత్రలో ఒక్కసారి కూడా రష్యా పూర్వరూపమైన సోవియెట్ ఏనాడూ దండెత్తిరాలేదు. అది 1956లో హంగెరీ, 1968లో చెకొస్లోవేకియా, 1979లో అఫ్గానిస్తాన్‌లలో దురాక్రమణలకు పూనుకున్నది. నాటోలో భాగమైన పశ్చిమ యూరప్ దేశాలపైగానీ... ఆ మాటకొస్తే ఫిన్లాండ్, స్వీడన్, స్విట్జర్లాండ్, యుగోస్లేవియా, ఆస్ట్రియా వంటి తటస్థ దేశాల జోలికిగానీ పోలేదు. పైగా అప్పట్లో పశ్చిమ జర్మనీ ఛాన్సలర్‌గా ఉన్న విలీ బ్రాంట్ సోవియెట్ ఛత్రఛాయలో ఉన్న తూర్పు యూరప్ దేశాలతో సఖ్యతకు ప్రయత్నించారు. అంతేకాదు... స్వీడన్ ప్రధాని ఓలోఫ్ పామే ఆధ్వర్యంలో 1982లో ఒక కమిషన్ నియమించారు. రెండు యూరప్‌లూ విన్యాసాల సమయంలో అవతలి వారికి ముందస్తు సమాచార మీయటం, నిరంతరం సంభాషించుకుంటూ పరస్పర విశ్వాసాన్ని పెంచుకోవటం చేయాలని ఆ కమిషన్ సిఫార్సు చేసింది. ఈ శాంతి యత్నాలకు మెచ్చి విలీ బ్రాంట్‌కు 1971లో నోబెల్ శాంతి బహుమతి ఇచ్చారు. ఆ బహుమతి కోసం వెంపర్లాడుతున్న ట్రంప్‌కు ఈ చరిత్ర తెలిస్తే మంచిది. ఆయుధాలు పోగేస్తూ పోతే భద్రత భేషుగ్గా ఉంటుందని నాటోకు ఎవరు నూరిపోస్తున్నారో గానీ... అందువల్ల ఆయుధ బేహారులు మాత్రమే బాగుపడతారు. నిరుడు నాటో రక్షణ వ్యయం 1.47 లక్షల కోట్ల డాలర్లు. ఇందులో అమెరికా వాటా 93,500 కోట్ల డాలర్లు. మిగిలిన 53,500 కోట్ల డాలర్లు యూరప్ దేశాలది. నాటోలో సభ్యత్వం లేని ఉక్రెయిన్ తరఫున దౌత్యం నెరపి, రష్యాకు నచ్చజెబితే ఈ మాత్రం కూడా ఖర్చయ్యేది కాదు. భద్రత, రక్షణ చర్చల ద్వారా సాధ్యం తప్ప రక్షణ వ్యయం పెంచుకుంటూ పోవటం ప్రత్యామ్నాయం కాదు. వాస్తవానికి అమెరికాతో కలిసి అఫ్గాని స్తాన్, ఇరాక్ , సిరియా తదితర దేశాలపై... సొంతంగా బోస్నియా, హెర్జెగోవినా, లిబియాలపై దాడులు చేసి విధ్వంసం సృష్టించింది నాటోయే! సురక్షితమైన, భద్రమైన ప్రపంచాన్ని సృష్టించటం... వాతావరణ సంక్షోభాలను అధిగమించటం వర్తమాన యుగ అవసరం. అందుకు భిన్నంగా ఆయుధ పూజకు పూనుకుంటే నాటో దేశాలతోపాటు ప్రపంచమంతా నష్టపోతుంది.

## నేడు పసుపుబోర్డు కార్యాలయ ప్రారంభం

మొదటి పేజీ తరువాయి

మధ్యాహ్నం 1.45 గంటలకు బేగంపేట్ నుంచి ప్రత్యేక హెలికాప్టర్ లో నిజామాబాద్ జిల్లా కలెక్టర్ కార్యాలయలోని హెలిప్యాడ్ వద్దకు చేరుకోనున్నారు. అక్కడి నుంచి వినాయక్ నగర్ లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్నీ ప్రారంభించడానికి వెళ్లనున్నారు. ఇక, మధ్యాహ్నం 2 గంటలకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షా ప్రారంభించ నున్నారు. 2 నుంచి 2.30 వరకు జాతీయ పసుపు బోర్డు కార్యాలయంలోనే ఉండనున్నారు. మధ్యాహ్నం 2.35 గంటలకు నిజామాబాద్ లోని కంటేశ్వర్ క్రాస్ రోడ్ లో ఏర్పాటు చేసిన డి శ్రీనివాస్ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నారు. 2. 45 నుంచి 4 గంటల వరకు పాలిటెక్నిక్ గ్రౌండ్ లో జరిగే కిసాన్ మహా బహిరంగ సభలో పాల్గొని ప్రసంగించనున్నారు. సాయంత్రం 5 గంటలకు బేగంపేట ఎయిర్ పోర్టుకు చేరుకుని ఢిల్లీకి తిరుగు ప్రయాణం అవుతారు. ఈ సందర్భంగా అర్వింద్ మాట్లాడుతూ బిజెపి అభివృద్ధికి కట్టుబడి పనిచేస్తోందని అన్నారు. ప్రధాన మంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలోని కేంద్రం ప్రభుత్వం దేశాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకెళుతోందని అర్వింద్ అన్నారు. పసుపుబోర్డుకు ఇచ్చిన హామీని నిలబెట్టుకున్న ఘనత బిజెపిదన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం పసుపు బోర్డును సాధించుకున్నామని అన్నారు. ఈనెల 29వ తేదీన నిజామాబాద్‌లో జాతీయ పసుపు బోర్డు కార్యాలయాన్ని ప్రారంభించడానికి కేంద్ర మంత్రి అమిత్‌షా వస్తున్నారని చెప్పారు. రైతు సభకు అధిక సంఖ్యలో తరలిరావాలన్నారు. దీంతో పసుపురైతులకు గిట్టుబాటు ధరలు దక్కడంతో పాటు, అంతర్జాతీయంగా ఎగుమతులకు అవకాశం పెరుగుతుందని అన్నారు. మోడీ 11 ఏళ్లలో కోట్లాది మంది పేదలకు ఇళ్లు కట్టించారని, వారికి నల్లా కనెక్షన్లు ఇప్పించారని ఎంపీ అన్నారు. అంతర్జాల సౌకర్యాన్ని విస్తరించారని, మారుమూల గ్రామాలకు విద్యుత్తు సౌకర్యం కల్పించారని, దేశంలో 60 కోట్ల మందికి ఆయుష్మాన్ భారత్ సౌకర్యం అందిస్తుందని, 50 కోట్ల మందికి జన్‌ధన్ బ్యాంకు ఖాతాలు ఇచ్చారని చెప్పారు. కొత్తగా 88 ఎయిర్‌పోర్టులు ఏర్పాటు చేశారని అన్నారు.

## హలో నిరుద్యోగి.. ఛలో సెక్రటేరియట్..!

మొదటి పేజీ తరువాయి

నిరుద్యోగుల ఛలో సచివాలయంకు CPM పార్టీ మద్దతు ఇచ్చినట్లు నిరుద్యోగులు చెప్పారు. బీఆర్ఎస్ హయంలో 95 శాతం ఉద్యోగాలు తెలంగాణ బిడ్డలకే దక్కేలా కేసీఆర్ చొరవ తీసుకున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తామన్న జాబ్ క్యాలెండర్ లో ఒక్క నోటిఫికేషన్ విడుదల చేయడం లేదని నిరుద్యోగులు ఆందోళనలో ఉన్నారు. ఇది జాబ్ క్యాలెండర్ కాదు జాబ్ లెస్ క్యాలెండర్ ఇది దగా క్యాలెండర్. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న జాబ్ క్యాలెండర్ అమలు కావడం లేదని నిరుద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఎన్నికల సమయంలో ఏడాదికి లక్ష ఉద్యోగాలు ఇస్తామని కాంగ్రెస్ పార్టీ నిరుద్యోగులకు హామీ ఇచ్చింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత 12 వేల ఉద్యోగాలకు మించి ఇవ్వలేదు. ఎన్నికల సమయంలో ఇందిరమ్మ నమరాలుగా మాట ఇస్తున్న అని ప్రియాంక గాంధీ యూత్ డిక్లరేషన్ ఇచ్చారు. యూత్ డిక్లరేషన్ లో 5 అంశాల చెప్పిన ప్రియాంక గాంధీ అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. స్కూటీ అంటే నాకు ఇష్టమని చెప్పిన ప్రియాంక గాంధీ, మహిళ స్టూడెంట్స్ కి ఇస్తామన్న స్కూటీ ఏమైందో సమాధానం చెప్పాలి. నిరుద్యోగ భృతి ఇస్తామన్న చెప్పిన ప్రియాంక గాంధీ, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి 20 నెలలు అవుతున్న నిరుద్యోగ భృతి అతి గతి లేదు. యూత్ డిక్లరేషన్ లో 5 హామీలు ఇచ్చిన ప్రియాంక గాంధీ, అధికారంలోకి వచ్చిన తరువాత ఏ ఒక్క హామీ నెరవేర్చలేదు. యూత్ డిక్లరేషన్ నెరవేర్చనందుకు రేవంత్ రెడ్డి పైన ఎందుకు మొట్టి కాయలు వెయ్యడం లేదు. ఎన్నికల సమయంలో తెలంగాణకు వచ్చిన గాంధీ కుటుంబం నిరుద్యోగ యువతి యువకులకు హామీలు ఇచ్చి దారుణంగా మోసం చేశారు. నిరుద్యోగుల పక్షాన మాట్లాడిన ప్రొఫెసర్ కోదండరాం, ఆకూనురి మురళీ, రియాజ్, ఆఖరికి ప్రియాంక గాంధీకి ఉద్యోగం వచ్చింది. తెలంగాణ రక్తంలోనే ప్రశ్నించే తత్వం ఉంటుంది. నిరుద్యుగులరా మీరు పోరాడుతూనే ఉండండి. మీ న్యాయ బద్ధమైన పోరాటానికి సంపూర్ణ మద్దతు బిఆర్ఎస్ ఇస్తుంది. రేపటి తరమైన విద్యార్థులకు ఫీజు రీయింబర్స్ మెంట్ ను వెంటనే విడుదల చేయాలి' అని డిమాండ్ చేశారు.

## 'అన్నపూర్ణ పథకం' పేరు మారిస్తే.. భారాస అధికారంలోకి వచ్చాక రద్దు చేస్తాం: కేటీఆర్

మొదటి పేజీ తరువాయి

జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో హైదరాబాద్‌లో నిర్వహిస్తోన్న 'అన్నపూర్ణ పథకం' పేరు మార్పుపై మాజీ మంత్రి, భారాస కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మండిపడ్డారు. ఈమేరకు సీఎం రేవంత్‌రెడ్డిపై 'ఎక్స్'లో కేటీఆర్ విమర్శలు గుప్పించారు. దిల్లీ బాస్‌లకు మీ విధేయత చూపించాలనుకుంటే మీ పేరును రాజీవ్ లేదా జవహర్‌గా ఎందుకు మార్చుకోకూడదని ప్రశ్నించారు. అన్నపూర్ణ క్యాంటీన్ల పేరు మార్చడం హాస్యాస్పదమన్నారు. 2028లో భారాస తిరిగి అధికారంలోకి వచ్చిన తర్వాత ఈ అర్థరహిత నిర్ణయాలన్నింటినీ రద్దు చేస్తామన్నారు. జీహెచ్ఎంసీ ఆధ్వర్యంలో అన్నపూర్ణ క్యాంటీన్ల ద్వారా రూ.5కే భోజనం అందిస్తున్నారు. ఇందిర క్యాంటిన్లుగా పేరు మార్చి.. రూ.5కే భోజనం, అల్పాహారం అందించాలని రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయించింది.

## నా కూతురు చావుకు పూర్ణచందర్ అనే వ్యక్తి కారణం: స్వేచ్ఛ తండ్రి

మొదటి పేజీ తరువాయి

2025, జూన్ 26 ఇద్దరికీ గొడవ జరిగితే నన్ను ఇంటికి రమ్మని పిలిచింది. ఆరోజు నేను స్వేచ్ఛతో మాట్లాడాను. పూర్ణచందర్?తో సంబంధం కొనసాగించలేనని కరాకండిగా చెప్పింది. పూర్ణ చందర్ కూడా ఉండలేనని చెప్పాడని అని తెలిపారు. పూర్ణచందర్ వేధింపుల వల్ల నా కూతురు తీవ్ర మానసిక వేదనకు గురైంది.. ఆ డిప్రెషన్ వల్లే ఆత్మహత్య చేసుకుందని ఆరోపించారు.

కాగా, యాంకర్ స్వేచ్ఛ ఆత్మహత్యకు పాల్పడిన విషయం తెలిసిందే. జవహర్ నగర్?లోని తన నివాసంలో శుక్రవారం (జూన్ 27) రాత్రి ఉరి వేసుకుని బలవన్మరణానికి పాల్పడింది. గాంధీ ఆసుపత్రిలో స్వేచ్ఛ మృతిదేహానికి పోస్ట్ మార్టం నిర్వహించారు. స్వేచ్ఛ కళ్లను ఆమె కుటుంబ సభ్యులు ఆసుపత్రికి దానం చేశారు. శనివారం (జూన్ 28) సాయంత్రం పార్శిగుట్టలో స్వేచ్ఛ అంత్యక్రియలు జరగనున్నాయి. స్వేచ్ఛ మృతి పట్ల పలువురు రాజకీయ నాయకులు, జర్నలిస్టులు, రచయితలు, కవులు, మేధావులు సంతాపం వ్యక్తం చేశారు.

## జులై 1న తెలుగు రాష్ట్రాల భాజపా అధ్యక్షుల ఎన్నిక

మొదటి పేజీ తరువాయి

ఈ మేరకు పార్టీ ప్రకటన విడుదల చేసింది.

**ఏపీలోనూ..**

భాజపా ఏపీ రాష్ట్ర అధ్యక్ష ఎన్నికకు నోటిఫికేషన్ విడుదలైంది. మూడు రోజుల్లో ఎన్నికల ప్రక్రియ పూర్తిచేయాలని అధిష్ఠానం నిర్ణయించింది. పార్టీ రాష్ట్ర ఎన్నికల అధికారి, రాజ్యసభ సభ్యులు పాకా సత్యనారాయణ విజయవాడలో మీడియా సమావేశం నిర్వహించి ఎన్నికల షెడ్యూల్ ప్రకటించారు. జూలై 1వ తేదీన పార్టీ నూతన అధ్యక్ష ఎన్నిక ప్రక్రియ పూర్తవుతుందని చెప్పారు. 30వ తేదీన నామినేషన్ స్వీకరణ.. అదే రోజు సాయంత్రంలోపు ఉపసంహరణ ఉంటుందని తెలిపారు.

## రైల్వే ట్రాక్ పై కారు నడిపి హల్‌చల్.. కట్ చేస్తే మెంటల్ హాస్పిటల్‌కు.. అసలేం జరిగిందంటే..

మొదటి పేజీ తరువాయి

**అసలేం జరిగిందంటే..**

గురువారం (జూన్ 26) నాగులపల్లి నుంచి శంకర్ పల్లి వెళ్లే మార్గంలో రైలు పట్టాలపై కారు నడుపుతూ యువతి హల్‌చల్ చేసింది. గమనించిన స్థానికులు నాగులపల్లిలో కారును అడ్డుకున్నప్పటికీ పట్టాలపై వేగంగా కారు నడుపుతూ ఆ యువతి ఎవరి మాట వినకుండా మొండికేసింది. అదే సమయంలో ఎదురుగా రైలొచ్చింది. ట్రైన్ లోకో పైలెట్ పట్టాలపై కారు వస్తుండటాన్ని గమనించి అలర్ట్ అయి ట్రైన్‌ను నిలిపివేశాడు. దీంతో.. పెద్ద ప్రమాదమే తప్పింది.

ఈ యువతి చేసిన ఈ పైత్యపు పని వల్ల పట్టాలపై మార్గమధ్యంలోనే పలు రైళ్లు ఆగిపోయాయి. రైళ్ల రాకపోకలకు అంతరాయం ఏర్పడి పలు రైళ్లు గంటల తరబడి ఆలస్యంగా నడిచాయి. సమాచారం అందుకున్న శంకరపల్లి పోలీసులు సదరు యువతిని అదుపులోకి తీసుకున్నారు. ఆ యువతి ఎవరు.. ఎందుకిలా చేసింది.. మద్యం మత్తులో ఉందా.. ఈ కోణాల్లో పోలీసులు ఆరా తీశారు.

## ఎయిరిండియా ప్రమాదం: డీఎన్‌ఏ పరీక్షలు పూర్తి.. మృతుల సంఖ్య 260

మొదటి పేజీ తరువాయి

జూన్ 12న అహ్మదాబాద్ నుంచి లండన్ బయల్దేరిన ఎయిరిండియా విమానం టేకాఫ్ తీసుకున్న కాసేపటికే ఓ వైద్యకళాశాల వసతిగృహంపై కూలిపోయిన విషయం తెలిసిందే. ఈ ప్రమాదంలో విమానంలో ఒకరు మినహా మిగతా 241 మంది ప్రాణాలు కోల్పోయారు. ఘటనాస్థలంలో ఉన్న పలువురూ మృతి చెందారు. శరీరాలు గుర్తుపట్టరాని విధంగా మారడంతో.. అధికారులు డీఎన్‌ఏ పరీక్షలు నిర్వహించారు. దాదాపు రెండు వారాల తర్వాత ఈ ప్రక్రియ కొలిక్కి వచ్చింది.

"విమాన ప్రమాదానికి సంబంధించి ఆఖరి మృతదేహానికి డీఎన్‌ఏ మ్యాచింగ్ పూర్తయ్యింది. అనంతరం కుటుంబ సభ్యులకు అప్పగించాం" అని అహ్మదాబాద్ సివిల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డా.రాకేశ్ జోషి తెలిపారు. దీంతో మొత్తం మృతుల సంఖ్య 260కి చేరినట్లు వెల్లడించారు. అందరి మృతదేహాలను కుటుంబ సభ్యులకు అప్పగించినట్లు చెప్పారు. గాయాలపాలైన మరో ముగ్గురు ప్రస్తుతం చికిత్స పొందుతున్నట్లు తెలిపారు.

వాస్తవానికి ఈ నెల 23 నాటికే 259 మంది మృతదేహాలను అధికారులు గుర్తించారు. 241 మంది విమాన ప్రయాణికుల మృతదేహాల్లో ఒకదాన్ని డీఎన్‌ఏ మ్యాచింగ్ కోసం పెండింగ్‌లో ఉంచారు. శుక్రవారం ఆఖరి మృతదేహం గుర్తింపును నిర్ధరించినట్లు తెలిపారు. 260 మంది మృతుల్లో 200 మంది భారతీయులు, 52 మంది బ్రిటిష్ పౌరులు, ఏడుగురు పోర్చుగల్ జాతీయులు, ఒకరు కెనడియన్ ఉన్నట్లు చెప్పారు.

"విమాన ప్రమాదంలో మృతదేహాలు గుర్తుపట్టరాని విధంగా మారాయి. ఎక్కువ సంఖ్యలో మృతులను గుర్తించాల్సి రావడంతో.. డీఎన్‌ఏ పరీక్షల ప్రక్రియ సంక్లిష్టంగా మారింది. ఇటువంటి సందర్భాల్లో మృతుల డీఎన్‌ఏను వారి కుటుంబ సభ్యుల నమూనాలతో సరిపోల్చేందుకు నెలల సమయం పడుతుంది. కానీ, ఈ కేసులో దాదాపు రెండు వారాల్లోనే పూర్తయ్యింది" అని ప్రభుత్వం ఓ ప్రకటనలో తెలిపింది.

## ప్రతి నగరానికి ఓ చరిత్ర ఉంది.. అవన్నీ పుస్తకాలుగా రావాలి: వెంకయ్య నాయుడు

మొదటి పేజీ తరువాయి

ఈ పుస్తకం కాశీలోని అనేక పార్శ్వాలను స్పృశించిందని చెప్పారు. కాశీ గురించి చెప్పకుండా భారత సంస్కృతి గురించి మాట్లాడలేమని తెలిపారు. పోలీసు అధికారిగా ఉండి కూడా ఇంత మంచి పుస్తకం రాయడం గొప్ప విషయమని కొనియాడారు.

"మన సంస్కృతిలో స్త్రీలకు గొప్ప ప్రాధాన్యం ఉంది. అందుకే దేశంలో నదులన్నీ స్త్రీల పేర్లే. ఈ నేల గొప్పదనం తెలిపే విధంగా నూతన విద్యావిధానం ఉండాలి. ఒక్కో నగరానికి ఒక్కో చరిత్ర ఉంది. అవన్నీ పుస్తకాలుగా రావాల్సిన ఆవశ్యకత ఉంది" అని వెంకయ్యనాయుడు అన్నారు.

## పద్మశ్రీ అవార్డు గ్రహీత స్వామి ప్రదీప్తానందపై దుమారం

పద్మ శ్రీ అవార్డు గ్రహీత స్వామి ప్రదీప్తానందపై పశ్చిమ బెంగాల్‌కు చెందిన ఓ మహిళ సంచలన ఆరోపణలు చేసింది. కార్తీక్ మహారాజ్ గా ప్రసిద్ధి చెందిన స్వామి ప్రదీప్తానంద తనపై పలుసార్లు అత్యాచారానికి పాల్పడ్డాడని ఆరోపించింది. తనకు పాఠశాలలో ఉద్యోగం ఇప్పిస్తానని చెప్పి 2013 నుంచి పలుమార్లు తనపై కార్తీక్ మహారాజ్ అత్యాచారం చేశాడని వెల్లడించింది. ఈ ఏడాది కేంద్రం బహూకరించిన పద్మశ్రీ అవార్డు గ్రహీతలలో మహారాజ్ ఒకరు. ఆయనపై ఇలాంటి ఆరోపణలు రావడం సంచలనంగా మారింది. పశ్చిమబెంగాల్ లోని ముర్షిదాబాద్ జిల్లాలోని భారత్ సేవాశ్రమ్ సంఘ బెల్దంగా యూనిట్ బాధ్యతలను కార్తీక్ మహారాజ్ నిర్వర్తిస్తున్నారు. ఆయనపై బాధితురాలు పోలీసులకు ఫిర్యాదు చేసింది. ఆశ్రమంలోని పాఠశాలల్లో ఒకటైన చాణక్ ఆదివాసీ అబాసిక్ బాలికా విద్యాలయంలో ఉద్యోగం ఇప్పిస్తానని మహారాజ్ హామీ ఇచ్చారని, 2013 జనవరిలో తనకు పాఠశాల హాస్టల్‌లో వసతి కూడా కల్పించారని పేర్కొంది. త్వరలోనే ఉద్యోగం కూడా ఇప్పిస్తానని హామీ ఇచ్చి తనపై లైంగిక దాడులకు పాల్పడ్డారని ఆరోపించింది. ప్రతిరోజు తనను ఆశ్రమం ఆవరణలో ఉన్న బిల్డింగ్ ఐదో అంతస్థులోకి తీసుకెళ్లి అత్యాచారం చేసేవాడని ఫిర్యాదులో పేర్కొంది. లైంగిక దాడి కారణంగా 2013లోనే తాను గర్భవతి నయ్యానని, పాఠశాల సిబ్బందితో కలిసి కార్తీక్ మహారాజ్ తనను ఓ నర్సింగ్ హోమ్‌కు తీసుకెళ్లి బలవంతంగా గర్భస్రావం చేయించాడని బాధితురాలు తెలిపింది. ఆ తర్వాత తనను ఉద్యోగంలోకి తీసుకోకుండా బయటకు పంపేశారని తెలిపింది.

కరపత్రం
తెలుగు దిన పత్రిక
ఆదివారం జూన్ 29 2025

# కోరుట్ల లో జాబ్ మేళా





**ఆకుల రంజిత్, కరపత్రం ప్రతినిధి**
**కోరుట్ల నియోజకవర్గం**

**– కోరుట్ల లోని కటకం సంగయ్య ఫంక్షన్ హాల్ లో జాబ్ మేళా ద్వారా 556 మంది కోరుట్ల యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించిన కోరుట్ల ఎమ్మెల్యే డా.కల్వకుంట్ల సంజయ్ గారు**

నవతరం, యువతరం చేతుల్లోనే దేశ భవిష్యత్.. కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ దేశ భవిష్యత్తు నవతరం, యువతరం చేతుల్లోనే ఉందని, ఆడవాళ్లు మగవాళ్లు అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరు తమ ప్రతిభను చాటుకొని ఉద్యోగాల్లో రాణించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు...పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా లో 1756 మంది విద్యార్థులు పాల్గొన్నారు..దేశ భవిష్యత్తు నవతరం, యువతరం చేతుల్లోనే ఉందని, ఆడవాళ్లు మగవాళ్లు అనే బేధం లేకుండా ప్రతి ఒక్కరు తమ ప్రతిభను చాటుకొని ఉద్యోగాల్లో రాణించాలని కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కల్వకుంట్ల పేర్కొన్నారు. పట్టణంలోని కట్కం సంగయ్య ఫంక్షన్ హాల్లో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మెగా జాబ్ మేళా ద్వారా 556 యువతకు ఉపాధి కల్పించారు...

తెలంగాణలో యువతరం గళం ఎత్తితేనే ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం సిద్ధించిందని పేర్కొన్నారు. కొత్త తరం తెలంగాణ రాష్ట్రాన్ని దేశంలోనే కాకుండా అంతర్జాతీయ స్థాయిలో పేరు ప్రఖ్యాతలు గడించేలా ముందుకు తీసుకెళ్లవలసిన అవసరం ఉందన్నారు...

యువత తలుచుకుంటే సాధించలేనిది ఏమీ లేదని తమ స్కిల్స్ ను ఉపయోగించి దేశ పునర్నిర్మాణానికి అవసరమైన మేధోసంపత్తిని పెంపొందించుకోవాలని పేర్కొన్నారు. జాబ్ ప్రొఫైల్స్ రోజురోజుకు మారిపోతున్నాయని కృత్రిమ మేధస్సు ద్వారా సరికొత్త ప్రపంచం ఆవిష్కరణం కానుందని తెలిపారు. 30 ఏళ్ల క్రితం చైనా, ఇండియా స్థూల ఉత్పత్తిలో తలసరి ఆదాయంలో సరి సమానంగా ఉండేవన్నారు. కాలక్రమమైన చైనా అభివృద్ధి చెందిన దేశంగా వృద్ధి సాధించిందన్నారు...

భారతదేశం అభివృద్ధి చెందుతున్న దేశం గానే మిగిలిపోయిందని పేర్కొన్నారు. అంతర్జాతీయ స్థాయిలో భారతదేశం అభివృద్ధి చెందాలంటే మహిళలు విద్య ,వైజ్ఞానిక, ఉద్యోగ రంగాల్లో రాణించాలన్నారు...

జాబ్ మేళాలో ఏ ఉద్యోగం సాధించిన జాయిన్ కావాలని, హైదరాబాదులో మహిళలకు ఏ అవసరం ఉన్న తనను సంప్రదించాలని సాయం అందించేందుకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఎమ్మెల్యే సంజయ్ గారు హామీ ఇచ్చారు...

తొలిమెట్టు నుంచే మలీ మెట్టుకు చేరుకుంటామని, ఉన్నత ఉద్యోగంలో స్థిరపడేందుకు ఉద్యోగ అనుభవం దోహదం చేస్తుందని తెలిపారు...

75 కంపెనీలకు చెందిన ప్రతినిధులు ప్రత్యేకంగా స్టాల్స్ ఏర్పాటు చేసి కేటగిర్లవారీగా నిరుద్యోగ యువతకు ఇంటర్వ్యూలు నిర్వహించి ఐటీ, ఫార్మా, ఫైనాన్స్, బ్యాంకింగ్ రంగాలకు చెందిన కంపెనీలు జాబ్ మేళాలో పాలుపంచుకున్నాయి..."

## సన్న బియ్యం త్వరితగతిన పంపిణీ చేయాలి

గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెటుపల్లి

**– రేషన్ దుకాణం పరిశీలించిన**
**–ఇబ్రహింపట్నం తహసీల్దార్ వరప్రసాద్**


రేషన్ దుకాణం లో మిషన్ పరిశీలిస్తున్న తహశీల్దార్ వరప్రసాద్

త్వరితగతిన రేషన్ దుకాణాలలో ప్రజలకు పంపిణీ కోసం 3 కోట బియ్యన్ని వెంటనే పంపిణీ చేయాలని ఇబ్రహీంపట్నం తాహసిల్దార్ వర ప్రసాద్ అన్నారు. శనివారం మండలంలోని ఎర్దండి, డబ్బా గ్రామాలలో రేషన్ దుకాణలను తనిఖీ చేసి బియ్యం పంపిణీ నీ,రికార్డుల ను పరిశీలించారు. ఈసందర్భంగా తహసీల్దార్ మాట్లాడుతూ గ్రామలలో 3 నెలల కోట రెషన్ కార్డుల వారిగా పంపిణీ చేసి ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చుడలన్నారు. ఈకార్యక్రమంలో డిప్యూటీ తహశీల్దార్ ప్రసాద్, సిబ్బంది, రేషన్ దుకాణం దారులు తదితరులు పాల్గొన్నారు.

# టోచన్ వాహనాన్ని ఢీకొన్న మంత్రి కారు



**– మంత్రికి తప్పిన ప్రమాదం,**
**గాయపడ్డ టోచన్ వాహన దారులు**




**ఆకుల రంజిత్,కరపత్రం ప్రతినిధి కోరుట్ల నియోజక వర్గం**

నిన్న కోరుట్ల నియోజక వర్గ పర్యటన ముగించుకొని మెటుపల్లి నుండి జగిత్యాల ధర్మపురి వైపు వెళ్తున్న రాష్ట్ర మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ గారి కారు సాయంత్రం ఆరపేట వద్ద ప్రమాదానికి గురైంది.మంత్రి గారి కారు ముందు చక్రాలు ఊడిపోయాయని,మంత్రి క్షేమంగా ఉన్నారని తెలిసింది. కానీ టోచన్ కారులో ఉన్న ఇమ్రాన్ భుజానికి బలమైన దెబ్బ తాకిందని తెలిసింది. ఈ ప్రమాదంలో ఎవరికీ ఏమి కాకపోవడంతో కాంగ్రెస్ శ్రేణులు ఊపిరి పీల్చుకున్నాయి అని ఒక వార్తను ప్రచారంలోనికి తెచ్చారు.ఈ ప్రమాదం జరిగిన తర్వాత మంత్రి మరో వాహనంలో వెళ్లిపోయారు.

**– అసలు జరిగిందేమిటి?**

కమ్మర్ పల్లి కి చెందిన యాకుబ్ పాషా,బాల్కొండకు చెందిన ఇమ్రాన్ తమ కారులో కోరుట్లకు వచ్చారు. కోరుట్ల లోని మెకానిక్ వద్ద నుండి ఇంకొక కార్ తీసుకొని, దానిని తమ కార్ కు టోచన్ కట్టి తీసుకొని పోతున్నారు.యాకుబ్ ముందు కారులో ఉన్నాడు, వెనక కారులో ఇమ్రాన్ ఉన్నాడు.ఈ వాహనాలు కమ్మర్ పల్లి వైపు,మంత్రి గారి కారు జగిత్యాల వైపు ఎదురెదురుగా వస్తున్నాయి.

కాన్వాయ్ తో వెళ్తున్న మంత్రి కారు, టోచన్ కారుకు బలంగా ఢీకొనడం వల్ల రెండు కార్లు దెబ్బతిన్నాయి.టోచన్ కారు నడుపుతున్న ఇమ్రాన్ భుజానికి బలమైన దెబ్బ తాకినట్టు తెలుస్తున్నది.

ఇది అనుకోకుండా జరిగిన ప్రమాదం.ఇందులో ఎవరూ ఉద్దేశ్య పూర్వకంగా కావాలని ఆక్సిడెంట్ చేయలేదు.

**– కానీ గాయపడ్డ ఇమ్రాన్,యాకుబ్ లను మెట్ పల్లి పోలీసులు పోలీస్ స్టేషన్ లో ఉంచారని,కనీసం హాస్పిటల్ కు కూడా పంపలేదని కమ్మర్ పల్లి కి చెందిన అహ్మద్ "కరపత్రం" ప్రతినిధికి ఫోన్ లో వాయిస్ మెసేజ్ ద్వారా సమాచారం అందించారు**

గాయపడ్డ యాకుబ్,ఇమ్రాన్ ల సెల్ ఫోన్లు కూడా తీసుకున్న మెట్ పల్లి పోలీసులు వారిని కాంటాక్ట్ కూడా చేయనివ్వడం లేదని అహ్మద్ అన్నారు.

ఈ ప్రమాదం గురించి, గాయపడ్డ ఇమ్రాన్ ల పరిస్థితి గురించి బాల్కొండ ఎమ్మెల్యే,మాజీ మంత్రి శ్రీ ప్రశాంత్ రెడ్డి గారికి విషయం తెలియ జేసి గాయపడ్డ ఇద్దరినీ పోలీసుల నుండి విడిపించి హాస్పిటల్ కు పంపించడం లో సహాయం అందించాలని కోరామని అహ్మద్ చెప్పారు.కోరుట్లకు చెందిన అడ్వకేట్ బోయిని సత్యనారాయణ గారికి కూడా సమాచారం అందించి సహాయం కోరామని అహ్మద్ చెప్పారు.బోయిని సత్యనారాయణ గారు కూడా దెబ్బలు తిన్న యాకుబ్ ఇమ్రాన్ లను హాస్పిటల్ కు పంపించేలా పోలీసులతో మాట్లాడతానని చెప్పారని అహ్మద్ అన్నారు.సాయంత్రం ప్రమాదం జరిగితే రాత్రి 11 గంటల సమయమైనా మెట్ పల్లి పోలీసులు యాకుబ్ ఇమ్రాన్ లను విడిచి పెట్టడం లేదని,కనీసం వైద్య సహాయం కూడా అందించడం లేదని అహ్మద్ అన్నారు.



శ్రీ ప్రశాంత్ రెడ్డి గారు కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ గారికి ఫోన్ లో విషయం తెలిపారని అహ్మద్ అన్నారు.పోలీసుల తో మాట్లాడి గాయపడ్డ బాధితులను హాస్పిటల్ కు పంపేలా ఎమ్మెల్యే సంజయ్ గారు చూస్తారని బాల్కొండ ఎమ్మెల్యే తమతో అన్నారని అహ్మద్ చెప్పారు.రాత్రి సమయం కావడంతో యాకుబ్ ఇమ్రాన్ ల బంధువులు ఏమీ చేయలేని పరిస్థితిలో ఉన్నారని అహ్మద్ చెప్పారు. అనుకోకుండా జరిగిన ప్రమాదంలో ఇలా పోలీసులు బాధితులను స్టేషన్ లో ఉంచుకోవడం ఒకింత ఆశ్చర్యం కలిగిస్తున్నదని అహ్మద్ అన్నారు.

## కోరుట్ల నియోజక వర్గంలో మంత్రి తొలి పర్యటన

గాజెంగి మహేశ్వర్, కరపత్రం మెట్ పల్లి

**– మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కు స్వాగతం పలికిన కాంగ్రెస్ శ్రేణులు**



కోరుట్ల నియోజవర్గానికి మొట్టమొదటిసారిగా విచ్చేసిన తెలంగాణ రాష్ట్ర ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ, వికలాంగుల సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ని శనివారం టీపీసీసీ డెలిగేట్ సుజిత్ రావు, కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు.ఈ కార్యక్రమంలో మెట్‌పల్లి వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కూన గోవర్ధన్, తెలంగాణ కిసాన్ కాంగ్రెస్ సేల్ జాయింట్ కోఆర్డినేటర్ వాకిటి సత్యం రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## కోరుట్ల కరెంట్ షాక్ మృతులకు చెక్కుల పంపిణీ



**కొండబత్తిని అమర్ నాథ్, కోరుట్ల టౌన్ ప్రతినిధి**

ఇటీవల గణపతి విగ్రహాల తయారీ షెడ్ లో విద్యుత్ షాక్ తో ప్రమాదవశాత్తు మరణించిన కోరుట్ల కి చెందిన ఎల్లుట్ల సాయి, అల్వల వినోద్ కుటుంబ సభ్యులకు శనివారం మంత్రి అడ్లూరి లక్ష్మణ్ తో కలిసి కోరుట్ల ఎమ్మెల్యే డా. కల్వకుంట్ల సంజయ్ పది లక్షల విలువ గల చెక్కులను అందజేశారు. ఈ కార్యక్రమంలో కోరుట్ల నియోజక వర్గ నాయకులు జువ్వాడి నర్సింగ రావు టో పాటు స్థానిక కాంగ్రెస్ కార్యకర్తలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## ఘట్ కేసర్ లో డే కేర్ సెంటర్ కావాలి

**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**



తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన మెమో నెం. 2407 ప్రకారం 29 జిల్లాల్లో ఒకటి చొప్పున, హైదరాబాదు, రంగారెడ్డి, మేడ్చల్-మల్కాజిగిరి, హనుమకొండ జిల్లాల్లో రెండేసి మల్టీ-సర్వీస్ డే కేర్ సెంటర్లు ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొంది.మల్కాజిగిరికి కేటాయించిన కేంద్రాన్ని ఘట్‌కేసర్‌లో ఏర్పాటు చేయాలని టాస్కా నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

## ఘనంగా పీవీ జయంతి



**కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధి**

మాజీ ప్రధాని పీవీ నరసింహరావు 105వ జయంతి వేడుకలను శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి కమ్మగూడలో ఇబ్రహీంపట్నం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు.మాజీ ప్రధాని పీవీ నరసింహరావు 105వ జయంతి వేడుకలను శనివారం తుర్కయంజాల్ మున్సిపాలిటి పరిధి కమ్మగూడలో ఇబ్రహీంపట్నం బ్రాహ్మణ సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పీవీ నరసింహరావు చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం నియోజకవర్గ బ్రాహ్మణ సేవా సంఘం గౌరవ అధ్యక్షుడు వేణుగోపాల్,అధ్యక్షుడు మోహన్‌రావు,నాయకులు సునీల్ శర్మ,బాలాంతర వీర్రాజు,రాఘవేంద్రరావు,వేంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## చలో నిజామాబాద్

**- పసుపు బోర్డ్ కార్యాలయ ప్రారంభ కార్యక్రమాన్ని విజయవంతం చేయగలరు**

**కొండబత్తిని అమర్ నాథ్, కోరుట్ల టౌన్ కరపత్రం**



భారతీయ జనతా పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు శ్రీ ధర్మపురి అరవింద్ గారి నాయకత్వంలో జాతీయ పసుపు బోర్డు ప్రారంభోత్సవానికి విచ్చేస్తున్న కేంద్ర హోం శాఖ మంత్రివర్యులు, అపర చాణిక్యుడు శ్రీ అమిత్ షా గారు పాల్గొంటున్న రైతు సమ్మేళనాన్ని విజయవంతం చేయగలరని బిజెపి ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఆకుల రంజిత్ గారు పిలుపు నిచ్చారు.కోరుట్ల లో నిర్వహించిన ఇట్టి కార్యక్రమం లో జిల్లా కిసాన్ మోర్చా అధ్యక్షులు కోడిపెల్లి గోపాలరెడ్డి గారు మరియు రైతునాయకులు పాల్గొన్నారు.

# కునారం ఫ్లైఓవర్ కుంగిన ఘటనపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ స్పందన...

**- రైల్వే అధికారులతో టెలిఫోన్ ద్వారా మాట్లాడిన ఎంపీ...**



**కరపత్రం ప్రతినిధి పెద్దపల్లి జిల్లా జూన్ 28:**
పెద్దపల్లి లోక్ సభ నియోజకవర్గం లోని కునారం గేట్ వద్ద రైల్వే ఫ్లై ఓవర్ కుంగిన ఘటనపై ఎంపీ గడ్డం వంశీకృష్ణ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు.ఈ ప్రమాదవశాత్తు పరిస్థితి కారణంగా రైల్వే రాకపోకలు నిలిచిపోవడంతో ప్రజలకు తీవ్ర అసౌకర్యం కలుగుతోందని ఎంపీ పేర్కొన్నారు.ఈ పరిణామాన్ని గురించి తెలుసుకున్న ఎంపీ దక్షిణ మధ్య రైల్వే అధికారులు, కేంద్ర రైల్వే మంత్రిత్వ శాఖతో టెలిఫోన్ ద్వారా మాట్లాడి, తక్షణంగా సమగ్ర నివేదిక సమర్పించాలని కోరారు.అలాగే, సమస్య పరిష్కారానికి వెంటనే శాశ్వత పరిష్కార మార్గాలను గుర్తించి తగిన చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ప్రజల రవాణా భద్రతకు తమా ప్రభుత్వం అత్యంత ప్రాముఖ్యత ఇస్తోందనీ,ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా జాగ్రత్తలు తీసుకోవాలనీ ,వంతెన యొక్క నిర్మాణ పరిస్థితిపై పూర్తి స్థాయి సాంకేతిక పరీక్షలు నిర్వహించాలనీ ఎంపీ వంశీకృష్ణ పేర్కొన్నారు.పర్యవేక్షణ లోపం లేదా నిర్వహణా లోపాల కారణంగా ఈ పరిస్థితి ఏర్పడిందా అన్న కోణంలోనూ విచారణ జరపాల్సిన అవసరం ఉందని ఎంపీ స్పష్టం చేశారు.

# టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు పరామర్శ...



**కరపత్రం ప్రతినిధి పెద్దపల్లి జిల్లా జూన్ 28:**
పెద్దపల్లి జిల్లా పెద్దపల్లి మండలం లోని రాఘవపూర్ గ్రామానికి చెందిన టి జి పి ఏ తెలంగాణ గురుకులాల పేరెంట్స్ అసోసియేషన్ జిల్లా ఇంచార్జ్, పెద్దపల్లి ఎట్ సుల్తానాబాద్ బాలుర గురుకుల పాఠశాల కళాశాల పేరెంట్స్ కమిటి చైర్మన్ సిలుముల సంజీవ్ తల్లి ఇటివల మరణించగా శనివారం రోజున టి జి పి ఏ రాష్ట్ర ఉపాధ్యక్షులు, రాష్ట్ర నిజ నిర్ధారణ కమిటి కన్వీనర్, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జ్ దార మధు స్వగ్రామం లోని వారి ఇంటికి వెళ్లి పరామర్శించి మనో ధైర్యం నింపి ప్రగాఢ సానుభూతి తెలిపి కుటుంబ సభ్యులకు టి జి పి ఏ కుటుంబం అండగా ఉంటుందని వారు భరోసా ఇవ్వడం జరిగినది. ఈ కార్యక్రమంలో టి జి పి ఏ జిల్లా నాయకులు గుండేటి శ్రీనివాస్, కాల్వ కుమార్, పేరెంట్ ఆవుల రమేశ్ లు తదితరులు పాల్గొన్నారు.

# చలో నిజామాబాద్



**- కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని డాక్టర్ రఘు పిలుపు**

**గాజెంగి మహేశ్వర్, కరపత్రం ప్రతినిధి మెట్ పల్లి**
నిజామాబాద్ కేంద్రంలో జూన్ 29 న జాతీయ పసుపు బోర్డు కేంద్ర కార్యాలయాన్ని ప్రారంభించడానికి విచ్చేస్తున్న కేంద్ర హెూమ్ శాఖ మంత్రి అమిత్ షా చేతుల మీదుగా ప్రారంభ సభను విజయవంతం చేయాల్సిందిగా తెలంగాణ పసుపు రైతుల సంఘం తరపున నిజామాబాద్ పార్లమెంట్ సభ్యులు ధర్మపురి అరవింద్ నాయకత్వంలో విజయవంతం చేయగలరని కోరుట్ల నియోజకవర్గం నాయకులు డాక్టర్ చిట్నేని రఘు శనివారం తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# జీలకర్ర నీరు తో ఎన్నో ఉపయోగాలు



**గజెల్లి రాజేంద్ర ప్రసాద్,కోరుట్ల**
ఉదయాన్నే జీరా నీరు తాగితే ఎన్ని లాభాలో తెలుసా? ఉదయాన్నే పరగడుపున జీరా నీరు తాగడం ఆరోగ్యానికి ఎంతో ప్రయోజనకరం.ఇది జీర్ణక్రియను మెరుగుపరచి, అసిడిటీ, గ్యాస్‌లను తగ్గిస్తుంది. శరీరాన్ని డిటాక్స్‌ఫై చేసి, రోగనిరోధక శక్తిని పెంచుతుంది.డీహైడ్రేషన్‌ను నివారించి, రక్తపోటు, కొలెస్ట్రాల్‌ను అదుపులో ఉంచుతుంది.రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంతో పాటు బరువు తగ్గించడంలో సహాయపడుతుంది.చర్మాన్ని కాంతివంతంగా ఉంచుతుంది.

# పరాయి పంచన అంగన్‌వాడీ కేంద్రం

**- తాళం వేసిన పొదుపు సంఘం మహిళలు**




కరుణాకర్ మల్లిగారి, కరపత్రం ప్రతినిధ
పౌష్టికాహార పంపిణీతో పాటు చిన్నారులకు పూర్వ ప్రాథమిక విద్యనందిస్తూ, పలు ప్రభుత్వ పథకాల అమలులో కీలకంగా మారిన అంగన్‌వాడీ సెంటర్‌కి (Anganwadi Center) తాళం వేయడంతో టీచర్‌తో పాటు చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు ఎండలో నిల్చున్న సంఘటన తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కొహెడలో చోటు చేసుకుంది. సుమారు 30 మంది చిన్నారులు, 40 మంది గర్భిణీలు, బాలింతలు ఉన్న అంగన్‌వాడీ సెంటర్‌కు పొదుపు సంఘం మహిళలు తాళం వేయడంతో చిన్నారులు, గర్భిణీలు, బాలింతలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. మున్సిపాలిటీ పరిధి కొహెడ అంగన్‌వాడీ సెంటర్-4ను గత కొన్నేండ్లుగా పొదుపు సంఘం భవనంలో కొనసాగిస్తున్నారు. అయితే ఈ నెల 27న పొదుపు సంఘంకు చెందిన మహిళలు అంగన్వాడి సెంటర్‌కు తాళం వేశారు. అంగన్వాడి సెంటర్‌ను ఖాళీ చేయాలని అంగన్‌వాడీ టీచర్‌పై ఒత్తిడి తీసుకోని వచ్చి అంగన్‌వాడీ కేంద్రానికి తాళం వేశారు. దీంతో టీచర్ సుజాత సాయంత్రం వరకు అక్కడే వేచి ఉన్నప్పటికీ తాళాలు ఇవ్వకపోవడంతో చేసేది ఏమిలేక ఆమె అక్కడి నుంచి వెనుదిరిగారు. తిరిగి శనివారం ఉదయం చిన్నారులు, గర్భీణీలు, బాలింతలతో కలిసి అంగన్‌వాడీ సెంటర్ వద్దకు చేరుకొని తాళం తీయాలని కోరిన పోదుపు సంఘం మహిళలు తాళం తీయకపోవడంతో చేసేది ఏమి లేక కొహెడలోని ప్రాథమిక పాఠశాల భవనంలో చిన్నారులను, గర్భీణీలు, బాలింతలను కూర్చోపెట్టి పాఠశాలకు చెందిన ఆహారమే వారికి అందించారు. అంగన్‌వాడీ సెంటర్‌లోనే ఆహర పదార్థాలు ఉండిపోవడంతో చిన్నారులకు ఆహారం అందించ లేక ప్రభుత్వ పాఠశాల నుంచి ఆహారం తీసుకున్నట్లు టీచర్ సుజాత తెలిపారు. సమస్యను ఉన్నతాధికారుల దృష్టికి సైతం తీసుకోని వెళ్లినట్లు చెప్పారు.

**- పాఠశాల భవనంలోకి అంగన్‌వాడీ**


అంగన్‌వాడీ సెంటర్‌ను ఖాళీ చేయాలని పోదుపు సంఘం మహిళలు తాళం వేసిన విషయం తమ దృష్టికి వచ్చిందని తుర్కయంజాల్ మున్సిపల్ కమిషనర్ అమరేందర్ రెడ్డి అన్నారు.అయితే పొదుపు సంఘం భవనంలో అంగన్‌వాడీ నిధులతో టాయిలెట్ నిర్మాణం చేపడుతుండడంతో పొదుపు సంఘం మహిళలు వ్యతిరేకించి అంగన్‌వాడీ సెంటర్‌కు తాళం వేశారు.ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ప్రాథమిక పాఠశాల భవనంలో ఒక గది అందుబాటులో ఉందని, దానికి మున్సిపాలిటి నుంచి పూర్తిస్థాయిలో మరమ్మత్తులు చేస్తామన్నారు.అందులోకి తరలించే వరకు పొదుపు సంఘం భవనంలో అంగన్‌వాడీ సెంటర్ కొనసాగుతుందని వెల్లడించారు.

# అందోల్ మండల్ పోతిరెడ్డి పల్లి గ్రామంలో విషాదం

**- శివంపేట్ పరిధిలోనీ పసల్ వాది బ్రిడ్జి పైన గుర్తు తెలియని వాహనం ఆటోని ఢి కొనడంతో.అక్కడికక్కడే ఆటో డ్రైవర్ మరణించాడు**







**కరపత్రం ప్రతినిధి పుల్కల్ మండల్ జూన్ 28..**
సంగారెడ్డి జిల్లా శివంపేట్ పరిధిలో నీ పసల్ వాది బ్రిడ్జి పైన గుర్తుతెలియని వాహనం ఆటోకీ ఢీకొనడంతో.అక్కడికక్కడే ఆటో డ్రైవర్ మరణించాడు సుమారు రాత్రి 9:30 సమయం లో పులిగారి యాదగిరి వయసు 34 భార్య మాధవి ఇద్దరు పిల్లలు పోతిరెడ్డిపల్లి గ్రామం గత కొంతకాలంగా భార్య పిల్లలతో ఇస్నాపూర్ గ్రామంలో నివసిస్తూఆటో ఫైనాన్స్లో తీసుకొని నడుపుతూ సహజీవనం కొనసాగిస్తున్నాడు విలేజ్ లో వ్యవసాయం పనులు స్టార్ట్ అవడంతో తిరిగి ఊర్లో నాటు వేద్దామని ఆలోచనతో తిరిగి మళ్ళీ ఊరికి వద్దామని అనుకోని అక్కడ రూమ్ ఖాళీ చేసి పోతిరెడ్డిపల్లి గ్రామంలోకీ ఆ యొక్క సామాను తీసుకొని వచ్చి పొలం పని చేసుకుంటూ నాటు వేసుకొని ఇక్కడే జీవనం కొనసాగిద్దామని యాదగిరి వాళ్ళ భార్యతో చెప్పి వాళ్ల భార్యని ముందుగానే ఇస్నాపూర్ వెళ్లి రూమ్ సరదామని చెప్పాడు దాంతో ఆమె ముందుగానే ఇస్నాపూర్ర్ కీ వెళ్లిరూము ముందుగానే ఇస్నాపూర్ కి వెళ్లిఇస్నాపూర్ లో ఆమె రూమ్ సదిరి పెట్టి ఆ యొక్క సామాన్లు రెడీగా ఉంచింది అయితే యాదగిరి ఏడుపాయల్లో ఫంక్షన్ ఉండడం వల్ల ఫంక్షన్ కు వెళ్లాడు తర్వాత తిరిగి మళ్ళీ ఇస్నాపూర్ వెళ్తుండగా ఫసల్వాది బ్రిడ్జిపై గుర్తుతెలియని వాహనం ఆటోని ఢీకొట్టడంతో ఆటో డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు స్పాట్లో చనిపోయాడు అనంతరం పోలీసులు వెళ్లి దర్యాప్తు కొనసాగించి సంగారెడ్డి హాస్పిటల్ కి తరలించడం జరిగింది దాంతో భార్య పిల్లలు కన్నీరు మున్నీరు, పెట్టుకున్నారు.పోతిరెడ్డిపల్లి లో విషాద ఛాయలు నెలకొన్నాయి.

# తెలంగాణ ఓపెన్ స్కూల్ అడ్మిషన్లు ప్రారంభం...

**- తెలంగాణ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కో-ఆర్డినేటర్ ఇల్లందుల విజయ్ కుమార్:**



**కరపత్రం ప్రతినిధి పెద్దపల్లి జిల్లా జూన్ 28:**
తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన ఓపెన్ స్కూల్ విధానం లో టెన్త్ , ఇంటర్ చదవడానికి 2025-2026 విద్యా సంవత్సరానికి గాను అడ్మిషన్ల కొరకు ఆన్లైన్ లో దరఖాస్తు చేసుకొనుటకు గాను ఈ సంవత్సరం జూలై 11 వ తేది వరకు నిర్దేశిత రుసుముతో, జూలై 12 నుండి ఆగస్టు 12 వ తేది వరకు ఆలస్య రుసుముతో ఆన్లైన్ లో దరఖాస్తు స్వీకరించటం జరుగుతుందని, కమాన్ పూర్ మండల కేంద్రంలో గల తెలంగాణ ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ కో- ఆర్డినేటర్ ,జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కమాన్ పూర్ ప్రధానోపాధ్యాయులు ఇల్లందుల విజయ్ కుమార్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....ఈ ఓపెన్ స్కూల్ విధానం లో, బడి మధ్యలో మానివేసిన వారికి ,10వ తరగతి ఫెయిల్ అయిన 14 సంవత్సరాలు నిండిన వారికి పదవ తరగతి చదువుకునే అవకాశం ఉంటుందనీ,అలాగే 15 సంవత్సరాలు నిండి పదవ తరగతి పూర్తి అయిన వారందరూ ఇంటర్ ఫెయిల్ అయిన వారికి ఇంటర్మీడియట్ చదువుకునే అవకాశం ఉంటుందనీ, మహిళలకు ,పలు వృత్తి వ్యాపార రంగాలలో ఉన్న వారికి, ఉద్యోగులకు,ప్రజా ప్రతినిధులకు,వివిధ సంఘాల సభ్యులకు సామాజికంగా, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ఇది ఒక మంచి అవకాశమని,సెలవు దినాలలో మాత్రమే తరగతులు నిర్వహించ బడుతాయనీ, కావున ఆసక్తి , అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోగలరని ,ఈ సదవకాశాన్ని వినియోగించుకోవాలని కోరారు.పూర్తి వివరాలకు, కమాన్ పూర్ మండల కేంద్రం లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కార్యాలయానికి వచ్చి సంప్రదించవచ్చని లేదా 7780760835, 6302744119 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని కోరారు.

# విజన్ ఓల్డ్ ఏజ్ హెూమ్ ను ఆకస్మిక తనిఖీ చేసిన న్యాయమూర్తి ఎం.హేమలత

- న్యాయమూర్తి ఓల్డ్ ఏజ్ హెూం వృద్ధులను పలకరిస్తూ అమ్మ మీ సమస్యలు ఏమిటి
- మీ ఆలనా పాలన బాగా చూసుకుంటున్నారా...
- ఏదైనా సమస్య ఉంటే మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ను ఆశ్రయించవచ్చు
- ఎం.హేమలత జూనియర్ సివిల్ జడ్జ్ కం చైర్మన్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్





**కరపత్రం ప్రతినిధి మెదక్ నర్సాపూర్**
తెలంగాణ రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థ, మెదక్ జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ఆదేశాల మేరకు నర్సాపూర్ మండల్ లీగల్ సర్వీస్ కమిటీ ఆధ్వర్యంలో నర్సాపూర్ స్థానికంగా ఉన్న విజన్ ఓల్డ్ ఏజ్ హెూమ్ ను న్యాయమూర్తి ఎం. హేమలత, ఆకస్మికంగా సందర్శించడం జరిగింది.
అనంతరం విజన్ ఓల్డ్ ఏజ్ హెూం లో ఉన్న వృద్ధులతో ప్రత్యక్షంగా కలిసి వారి బాగోగులు అడిగి తెలుసుకోవడం జరిగింది, పలువురు వృద్ధులు వారికి పింఛన్ రావట్లేదని పింఛన్ మంజూరు చేయించమని న్యాయమూర్తిని కోరడం జరిగింది,న్యాయమూర్తి స్పందిస్తూ అర్హులైన వ్యక్తులకు సంబంధిత అధికారుల ద్వారా మాట్లాడి మండల్ లీగల్ సర్వీస్ కమిటీ నర్సాపూర్ ద్వారా పరిష్కరించే ప్రయత్నం చేస్తామన్నారు, అదేవిధంగా వృద్ధుల పట్ల ప్రేమ అనురాగాలతో మమకారంతో వారిని చూసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో లీగల్ సర్వీస్ న్యాయవాది సి.హెచ్. స్వరూప రాణి, ఓల్డ్ ఏజ్ హెూమ్ ప్రతినిధి సుధాకర్ రెడ్డి, సిబ్బంది సుజాత, శిరీష, రాజు లీగల్ సర్వీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.